Eenadu (East Godavari Edition) Dt 27/02/14

# ఆత్మవిశ్వాసం ఉంటే అందలమే...

## హైదరాబాద్ మెట్రో రైలు ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి

ఏ వృత్తిలో నైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సులభమేనని హైదరాబాదు మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. రెడ్డి అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. చదువుకొనే అంశాలనే కాకుండా ఇతర అంశాల్లోనూ నిష్ణాతులైనప్పుడే లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చన్నారు. దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమంలో భాగంగా టాటా మోటార్స్, ఎన్ఐటి జెంషెడ్‌పూర్‌లో నిర్వహించిన టెక్నికల్ ఫెస్ట్‌లో చివరి దశకు చేరుకున్న 14 ప్రాజెక్టులలో ఆదిత్య ఇంజినీరింగు కళాశాలలో మెకానికల్ విద్యార్థులు రూపొందించిన ఎ.టి.వి. (ఆల్ టెర్రియన్ వెహికల్) వాహనం చోటు సంపాదించుకోవడం పట్ల కళాశాలల యాజమాన్యాన్ని అందుకు కారకులైన విద్యార్థులను ఎన్.వి.ఎస్. రెడ్డి అభినందించారు. తాను హైదరాబాదులో మెట్రో రైలు నిర్మాణానికి చేస్తున్న కృషిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిదేనిలోని తక్కువకాదని అయితే వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసినపుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్. రెడ్డిని వైస్‌ఛైర్మన్ సతీష్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆదిత్య గ్లోబల్‌స్కూల్ డైరెక్టర్ ఎన్.సుగుణ, ఆదిత్య ఇంజినీరింగు కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎం.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఎ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్.వి.ఎస్.రెడ్డి**

- న్యూస్‌టుడే, గ